క్లుప్తంగా

బీజేపీకి గుణపాఠం చెబుతాం



పెర్కిట్(ఆర్మూర్): భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ మూగ ప్రభాకర్ అన్నారు. మామిడిపల్లిలో శనివారం 'ఎన్నికలు–ప్రజాస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో అన్ని కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీల మద్దతు కూడగట్టుకుని బీజేపీని ప్రజా క్షేత్రంలో ఓడించడానికి కృషి చేస్తామన్నారు. నాయకులు నారాయణ, పల్లెపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య, లింబాద్రి, అంగిరి ప్రదీప్, అస్లాం, అబ్దుల్లా, ప్రకాష్, సుధాకర్, సాయిరాం పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనాలి



నందిపేట్(ఆర్మూర్): అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కోరారు. నందిపేటతో పాటు మండలంలోని వెల్మల్ గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. నందిపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొని జెండా ఎగురవేశారు. వెల్మల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను కాపాడాలని కోరారు. మచ్చర్ల సాగర్, ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమునముత్యం, ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, బాలగంగాధర్, బొడ్డు రాజశేఖర్, ప్రభాకర్, మురళి, భరత్, భజరంగ్, కానూరిసాగర్, గందంసాయిలు, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అంటే ఒక భరోసా అని అన్నారు. నాయకులు పూజనరేందర్, సంతోష్, సుంకరి రవి, రాజా బాబు, నర్మే నవీన్, దొండి శ్యామ్, మీర శ్రవణ్, రంజిత్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయిస్తే జరిమానా



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ప్లాస్టిక్ విక్రయిస్తున్న పలు దుకాణాల్లో శనివారం ఎన్విరాల్‌మెంట్ అధికారి పూర్ణమౌళి దాడులు నిర్వహించి దుకాణ యాజమానులకు జరిమాన విధించారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్‌ను విక్రయించవద్దన్నారు. మూడు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 12వేల జరిమానా విధించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని రిలీజ్ చేయాలి



రుద్రూర్: కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే రిలీజ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ గోదాంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని తీసుకెళ్లడానికి వస్తే ఏఎంసీ కార్యదర్శి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీసుకున్న రుణంకు సంబంధించి బ్యాంకులో డీడీలు కూడా తీశామని అధికారులు స్పందించి తమ ధాన్యాన్ని గోదాం నుంచి రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ శంకర్‌పటేల్, రైతులు ఉన్నారు. ఈ విషయమై ఏఎంసీ కార్యదర్శికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు.

నియామకం

వర్ని: మోస్రా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పిట్ల హరీష్ నియమితులయ్యారు. బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పెద్దంగారి సతీష్ ,కోశాధికారిగా శివకుమార్‌లను నియమించారు.

నిరుపయోగంగా బస్టాండ్

- బాల్కొండలో బైపాస్ రోడ్డు కారణంగా లోనికి రాని బస్సులు
- రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉంటున్న ప్రయాణికులు



రోడ్డుపై బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



బాల్కొండలో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ భవనం

బాల్కొండ: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ భవనం దశాబ్ద కాలంగా నిరూపయోగంగా మారింది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూస్తూ, ఇబ్బందులు పడుతున్నారు.

1991లో నిర్మాణం..

బాల్కొండ మండల కేంద్రంలో బస్టాండ్ భవనాన్ని 1991 సంవత్సరంలో నిర్మించారు. మండల కేంద్రం గుండా జాతీయ రహదారి పోవడంతో ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఉంటుందని అప్పటి పాలకులు ఆలోచన చేసి జాతీయ రహదారి పక్కనే నిర్మించారు. 2007 వరకు బస్సులు బస్టాండ్‌లోనే నిలపడంతో ప్రయాణికులు బస్టాండ్‌కు వెళ్లి రాకపోకలు కొనసాగించేవారు. కానీ 2007లో జాతీయ రహదారి విస్తారణ పనులు చేపట్టారు. అందులో భాగంగా బాల్కొండ వద్ద పాత జాతీయ రహదారి కాకుండ బైపాస్ రోడ్డు ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆనుకునే విధంగా రోడ్డు వేశారు. అప్పటి నుంచి బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లడం లేదు. దీంతో ప్రయాణికులు కూడ బస్టాండ్‌లోకి రాకుండా, రోడ్డుపైనే బస్సుల కోసం వేచి చూస్తున్నారు. దీంతో బస్సులు వెళ్లక, ప్రయాణికులు రాక బస్టాండ్ భవనం నిరూపయోగంగా మారింది. దీనికి తోడు మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ బాల్కొండ గుట్టపై నిర్మించారు. అక్కడికి వెళ్లటకు సిమెంట్ రోడ్డు బస్టాండ్ భవనం ముందర నుంచి నిర్మించారు. దీంతో బస్సులు వెళ్లే అవకాశం లేకుండ పోయింది.

పట్టించుకోని అధికారులు..

బాల్కొండ మండల కేంద్ర పరిస్థితి పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది. మండల కేంద్రంలో ప్రయాణికులు బస్సుల కోసం రోడ్డుపైనే ఎదురుచూసే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు, వానలకు ఇబ్బందులు పడుతూ రోడ్డుపైనే బస్సుల కోసం వేచిచూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రమాదాలు సంభవించక ముందే బస్టాండ్‌కు బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సమస్యల పరిష్కారం



పెర్కిట్‌లో మాట్లాడుతున్న మోహన్ రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలవగానే సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తారని మాజీ ఎమ్మెల్సీ భట్టాపూర్ మోహన్‌రెడ్డి అన్నారు. పెర్కిట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులు, పింఛనర్లకు ఐదవ తారీఖులోపు వేతనాలు అందిస్తున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నాయకులు మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, పుష్పాకర్‌రావు పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని సామాజిక వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నాయకులు మురహరి, సంగయ్య మనోహర్, సాయిలు, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అర్వింద్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

కమ్మర్‌పల్లి: మహిళలకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500కే సిలిండర్ పథకాలు అమలు చేయని బీజేపీకి, ఎంపీ అర్వింద్‌కు తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వ హించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లోఆయన పాల్గొని, మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ. 500కే సిలిండర్ పథకాలు అమలు చేయని బీజేపీకి, ఎంపీ అర్వింద్‌కు తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేద న్నారు. పీఎం మోదీ మాటలతోనే పబ్బం గడుపు తున్నారని పేదలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ పాలెపు గంగారాం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, నాయకులు నగేష్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోదీ విజయానికి అందరూ పాటుపడాలి



మాట్లాడుతున్న గాండ్ల తేలికుల సంఘ సభ్యులు

వర్ని: నరేంద్ర మోదీని మూడోసారి ప్రధాన మంత్రిగా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గాండ్ల తేలికులు విస్తృత ప్రచారం చేసి, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్వాయి కిషన్ పిలుపునిచ్చారు. వర్ని మండలం జాకోర గ్రామంలో శనివారం మోదీ కుటుంబం కుల పెద్దల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు, ప్రతి గాండ్ల కులస్తులు బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి ఇతరులను సైతం బీజేపీకి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. నాయకులు రాజు, దత్తు, అంజయ్య ఉన్నారు.

సంక్షిప్తం

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు ఖాందేష్ శ్రీనివాస్, విద్యా ప్రవీణ్ పవార్, జింధం నరహరి, విద్యా గోపి కృష్ణ, శ్రీకాంత్, గోనె శ్రీధర్, బేతు గంగాధర్, తులసి పట్వారి, మీరా శ్రావణ్, ఖాందేష్ గంగాధర్, శ్రీనివాస్, విశ్వనాథ్ రాజేష్, శ్రీను, సాయి పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో ప్రతిభ

ఆర్మూర్‌టౌన్: విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ నిర్వహిస్తున్న నేషనల్ లెవల్ అబాకస్ పోటీలకు జెంటిల్ కిడ్స్ పాఠశాల ఒకటో తరగతి విద్యార్థి వర్షిత్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రకాష్ శనివారం తెలిపారు. అలాగే పలువురి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపాల్ లతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

రుద్రూర్: మండలంలోని రాయకూర్ గ్రామంలో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆహర ఉత్పత్తులు- పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కోఆర్డినేటర్‌లు సాయి ప్రసాద్, సమీన్ పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం..

బాల్కొండ: బాల్కొండ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఇటీవల ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. దీంతో విద్యార్థినులు రితీష, వైష్ణవిలను శనివారం జిల్లా కేంద్రంలో డీఈవో దుర్గాప్రసాద్ సన్మానించారు. ఎస్‌వో భవాని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



బాల్కొండ: మండలంలోని నాగాపూర్ లిఫ్ట్ చైర్మన్ సరికేల చిన్నయ్య, ఆయన అనుచరులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. మోర్తాడ్‌లోని ప్రజానిలయంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వెంకటేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని కల్పించాలి



బాల్కొండ: అడిగి వారికి వెంటనే ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ మహిమొద్దీన్ అన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో శనివారం ఆయన ఉపాధిహామీ కూలీలతో కలిసి మాట్లాడారు. పై మాట్లాడారు. పని చేసే చోట కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. సంఘ సభ్యులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని కలిసిన నాయకులు



రెంజల్(బోధన్): బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మండలంలోని మున్నూరుకాపు ప్రతినిధులు శనివారం నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. బీఆర్ఎస్ నాయకుడు బుజ్జి(హాన్మండ్లు), ఆర్మూర్ లడ్డు, లక్ష్మణ్, రమేష్, శ్రీకర్ తదితరులు ఉన్నారు.

స్వర్గ రథం బిల్లులు కాజేశారు

భీమ్‌గల్: పట్టణంలో ప్రభుత్వ నిధులతో స్వర్గ రథం కొనుగోలు చేయకుండానే చేసినట్లు ప్రజాప్రతినిధి, అధికారులు చూపుతున్నారని భీమ్‌గల్ యువకులు ఆరోపణలు చేస్తున్నారు. ఈమేరకు కలెక్టర్‌కు వారు ఫిర్యాదు చేశారు. ఏడాది క్రితం మంజూరైన నిధులను అధికారులు, ఓ ప్రజాప్రతినిధి కలిసి కాజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జోరుగా బీజేపీ శ్రేణుల ప్రచారం



బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ కార్పొరేటర్ పంచవర్ష ప్రవళిక గ్రామంలో తిరుగుతూ.. బీజేపీకి ఓటు వేసి ఎంపీగా అర్వింద్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ నేతలు నోముల సాయారెడ్డి, నాయకులు నవీన్, రాజేశ్వర్, శేఖర్, పోశెట్టి, శ్రీను పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్..



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని 11వ వార్డులో శనివారం కాంగ్రెస్ నాయకులు గడప–గడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. నాయకులు పాషా మోయినొద్దీన్, హరికాంత్‌చారీ, కౌన్సిలర్‌లు శరత్‌రెడ్డి, ఇమ్రాన్, మీర్ నజీర్ అలీ, రవిందర్‌రెడ్డి, ప్రమోద్, నాయకులు విష్ణు, దాము ఉన్నారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఠానాకాలన్, ధర్మారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని తెలిపారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే..



భీమ్‌గల్: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శనివారం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండలంలోని రహత్నగర్, దేవక్కపేట్ గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నడూ ఇక్కడి గ్రామాలకు రాలేదని, ఇక్కడి మంచి, చెడులు పట్టించుకోలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతె గ్రామంలో..

వేల్పూర్: మండలంలోని మోతె, పచ్చలనడ్కుడ గ్రామాలలో ఉపాధిహామీ కూలీల వద్ద బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అవినీతిలేని పరిపాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మోహన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి ఉన్నారు.

బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన



సాటాపూర్‌లో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

రెంజల్: దేశంలో సుస్థిర పాలన ప్రధాని మోదీతోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సాటాపూర్, బోర్గాం, తాడ్‌బిలోలి గ్రామాల్లో శనివా రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ యా గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న చెరువుల వద్దకు చేరుకుని కూలీలతో ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను, నిధుల ను రాష్ట్ర ప్రభుత్వాలు దుర్వినియోగం చేస్తున్నా యని ఆరోపించారు. హిందువుల మనోభావాలను కించపరిచే పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆదరించాలని ప్రజలను కోరారు. నాయకులు గోపీకృష్ణ, యోగేశ్, శ్రీధర్, సంతోష్, శ్రీనివాస్, రాజశేఖర్, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తాం



కొత్తపల్లిలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

మాక్లూర్/నందిపేట్(ఆర్మూర్): కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నాటికి రైతులకు రూ: 2 లక్షల రుణమాఫీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంజ్లి, కొత్తపల్లి, చిక్లి గ్రామాలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసేవరకు కేంద్రాలు కొనసాగుతాయని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. బీఆర్ఎస్ నాయకుడు డీలర్ శ్రీనివాస్‌తో పాటు మరికొంత మంది వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నందిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నందిపేట, డొంకేశ్వర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి తాటిపత్రి జీవన్‌రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలుపించాలని అన్నారు. నాయకులు రవీందర్‌రెడ్డి, రవికుమార్, వెంకటేశ్వర్‌రావు, పోశెట్టి, గంగాధర్‌గౌడ్, బూరోల్ల అశోక్, శ్రీనివాస్‌గౌడ్, భూపాల్, పురుషోత్తంరావు, దయాకర్‌రావు, అమరేందర్‌రావు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి





చందూర్‌లో మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ.. బీజేపీలో చేరుతున్న బస్వాపూర్ యువకులు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీ నారాయణ
- చందూర్‌లో పార్టీ నేతల సమావేశం

వర్ని: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు చందూరు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జహీరాబాద్ అభ్యర్థి బీబీ పాటిల్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. మాశెట్టి విటల్, శ్రీనివాస్, నాగం సాయిలు, గణేష్‌సింగ్, చరణ్, సాయిరెడ్డి, నర్సింలు, సుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక..

రుద్రూర్: కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు శనివారం బీజేపీలో చేరారు. కోటగిరిలోని పార్టీ కార్యాలయంలో వారికి యెండల లక్ష్మీనారాయణ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే బీజేపీలోకి భారీగా చేరుతున్నారని యెండల అన్నారు. దొరబాబు, ఏముల నవీన్, మోహన్‌రావ్, రామేశ్వర్, నితిన్, కళ్యాణ్, దత్త, ఈశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీతో అభివృద్ధి సాధ్యం



బోధన్: బీజేపీతోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బోధన్‌లోని ఏకచక్రేశ్వరాలయంలో శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ ఎంపీ అభ్యర్థి అర్వింద్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ ముగిసిన అఖండ శివనామ సప్తాహం



బోధన్‌రూరల్: పట్టణంలోని చక్రేశ్వర శివాలయంలో వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ అఖండ శివనామ సప్తాహం కార్యక్రమం శనివారం ముగిసింది. ఈసందర్భంగా వీరశైవ పవిత్ర గ్రంథమైన పరమరహస్య పారాయణ పఠనం చేశారు. బాబాయప్ప స్వామీజీ, నర్సింగ్ అప్ప, పొడయ్య రాజేందర్ అప్ప, సమాజ్ ప్రతినిధులున్నారు.

■ ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శనివారం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన సత్రంలో పాల్గొన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయ 5వ వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రేగుంట దేవేందర్, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు శ్రీను, సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

■ బాబా ఆలయ వార్షికోత్సవం



ఎడపల్లి (బోధన్): మండలంలోని బాపునగర్ గ్రామంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదానం చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్, పులి శ్రీనివాస్, జైతాపూర్ సింగిల్ విండో చైర్మన్ నారాయణ, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



బోధన్: బాలబాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్య సమాజ్ ప్రతినిధులు తెలిపారు. పట్టణంలోని ఆర్యసమాజ్ ప్రాంగణంలో ఆర్య సమాజ్, దయానంద గోశాల బోధన్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలబాలికలకు సదాచార ప్రశిక్షణా శిబిరం శనివారం కొనసాగింది. మే 2వరకు శిబిరం కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో బాలబాలికలకు కర్రసాము, యోగ, ధ్యానం సాధన శిక్షణ నిర్వహించారు. ఆర్య సమాజ్ ప్రతినిధి ప్రదీప్‌గుప్తా, అధ్యాపకులు ఉట్నూరు పద్మ, ప్రణవ్‌కుమార్, వేదమిత్ర పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ - 12.30 టిల్లు స్క్వేర్ - 3.35, ది ఫ్యామిలీ స్టార్ - 6.35 కొంచెం హాట్కె (తెలుగు) - 10.00
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ - 12.20, 6.45, 9.45 ది ఫ్యామిలీ స్టార్ - 3.20
స్క్రీన్-3 –	రత్నం (తెలుగు)- 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-4 –	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 12.35, 3.30, 6.35, 9.30